క్లుప్తంగా

10 మంది వలంటీర్ల రాజీనామా



ఎంపీడీవో రాంబాబుకు రాజీనామా పత్రాలు ఇస్తున్న ఏపీపురం పంచాయతీలోని వలంటీర్లు

నాతవరం : మండలంలో అనంత పద్మనాభపురం నాతవరం పంచాయతీలకు చెందిన పది మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో జాగరపు రాంబాబుకు కార్యాలయంలో అందజేశారు. గతంలో ఆయా పంచాయతీల నుంచి వలంటీర్లు రాజీనామాలు చేయగా మిగిలిన వారు కూడా రాజీనామాలు చేసి విలేకరులతో మాట్లాడారు. మాపై టీడీపీ నాయకులు అనేక ఆరోపణలు చేయడమే కాకుండా మనస్థాపానికి గురి చేసే విధంగా ఇబ్బందులు పెట్టేవారన్నారు. రాజకీయాలకు అతీతంగా తాము ప్రజలకు సేవ చేస్తుంటే ఓర్వలేక కుట్ర చేసేవారన్నారు. రాజీనామా చేశాక మా సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ ఇంతవరకు వలంటీర్లపై అనేక ఫిర్యాదు చేసేవారని రాజీనామాలు చేశాక, వారు స్వతంత్రంగా వ్యవహరించుకో వచ్చన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ఎస్.రాయవరం : కొరుప్రోలు సబ్‌స్టేషన్ పరిధిలో పెనుగొల్లు , సోమిదేవపల్లి ఫీడర్ల మెయింటెనెన్స్ పనుల కారణంగా శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉంటుందని అనకాపల్లి ఈఈ రాజశేఖర్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పెనుగొల్లు, సోమిదేవపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే ప్రచారం

నాతవరం : మండలంలో వై.బి.పట్నం, గన్నవరం, వై.బి.అగ్రహారం, కె.ఆర్.సి.పురం, వి.బి.అగ్రహారం, బుచ్చెంపేట, మన్యపురట్ల, లింగంపేట, ఆర్.పి. అగ్రహారం, అనంత పద్మనాభపురం గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు తెలిపారు. మండలంలో గల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు, అభిమానులు రావాలన్నారు.

ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సేవలు

అనకాపల్లి: ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సేవలను ఆన్‌లైన్‌లో అందజేయనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి కె.శాంతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఆపైన విద్యార్హతలు గల యువతీయువకులు ఉద్యోగ అవకాశాలు, తమ విద్యార్హతల నమోదు కోసం జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించవలసిన అవసరము లేదని, ఆన్‌లైన్‌లో ఎంప్లాయింట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. గతంలో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న నిరుద్యోగులు గడువుముగిసిన వెంటనే ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు employment.ap.gov.in సంప్రదించాలని ఆమె కోరారు.

అంకితభావంతో విధులు నిర్వహించాలి

- ఎస్పీ మురళీకృష్ణ
- పదవీ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐకి ఘన సన్మానం



ఏఆర్ ఎస్ఐ సూరిబాబు దంపతులను సన్మానిస్తున్న ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

తుమ్మపాల: పోలీసు సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. పదవీ విరమణ చేసిన ఏఆర్ ఎస్ఐ కె.సూరిబాబు దంపతులను ఎస్పీ కార్యాలయంలో గురువారం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరిబాబు విశేష సేవలందించారని చెప్పారు. కానిస్టేబుల్‌గా పోలీస్‌శాఖలో చేరి, ఎస్ఐ స్థాయికి ఎదిగారని తెలిపారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించగలిగే ఈ ఉద్యోగంలో చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణరావు, ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓటేయండి

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి
- కంబాల జోగులు విస్తృత ప్రచారం



పాటిమీద గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కంబాల జోగులు

నక్కపల్లి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి చూసి ఓటేయాలని పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు కోరారు. గురువారం ఆయన అమలాపురం, మూలపర, పాటిమీద, బంగారయ్య పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్రగ్రంథంగా భావించి అమలు చేసిన ఘనత జగనన్నదేనన్నారు. ప్రస్తుతం అమలు చేసే పథకాలను మరో ఐదేళ్లు కొనసాగిస్తామని పేర్కొంటూ ఈ ఏడాది మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. చేయగలిగినవే మేనిఫెస్టోలో చేర్చారన్నారు. చంద్రబాబు మాదిరిగా అధికారంలోకి రావడం కోసం అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వడం లేదన్నారు. ఎమ్మెల్యేగా తనను , ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాల నాయుడిని గెలిపించాలని, రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని అభ్యర్థించారు. మూలపర గ్రామంలో మాజీ సర్పంచ్ రామలక్ష్మి దంపతులు బుద్ధుడి చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ ప్రచారంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షులు పాపారావు, తాతారావు, సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ లొడగల చంద్రరావు, జేసీఎస్ కన్వీనర్ సూరాకాసుల గోవిందు, పార్టీ నాయకులు రోళ్ల శ్రీను, గొర్ల బాబూరావు, శేషారత్నం, యలమంచిలి వంకా కృష్ణ, పి.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్
- 25వ వార్డులో ఎన్నికల ప్రచారం



వజ్రగడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్



ఎమ్మెల్యే గణేష్ ఓటర్లతో మాటా మంతి



మాకవరపాలెంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గ్రామస్థులు

నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలిటీలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని, మరింత అభివృద్ధి జరగాలంటే మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు రాజేష్ కౌన్సిలర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపాలిటీ 25వ వార్డులో గురువారం ఎమ్మెల్యే చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, వార్డు ఇన్‌ఛార్జి దేవత అరుణతో కలిసి ముందుగా రామాలయంలో పూజలు నిర్వహించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే గణేష్‌కు అడుగడుగునా వార్డు ప్రజలు పూలు చల్లి హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మీ కుటుంబానికి మేలు జరిగితేనే నాకు ఓటేయండి.. అన్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు భవిష్యత్తులో కొనసాగాలంటే ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌ఛైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏకా శివ, పార్టీ పట్టణ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, స్టేట్ డైరెక్టర్లు షేక్ ఉన్నీషా బేగం, కర్రి శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, పార్టీ సీనియర్ నాయకులు కర్రి రామ్‌గోపాల్, మీసాల సత్యనారాయణ, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, లగుడు స్వామి పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు మంచి చేయడమే జగనన్న లక్ష్యం

మాకవరపాలెం: టీడీపీ ఇస్తున్న మోసపు హామీలను ప్రజలు నమ్మొద్దని నర్సీపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. మండలంలోని వజ్రగడ, సీతన్న అగ్రహారం, లచ్చన్నపాలెం, మాకవరపాలెం, తామరం, రాచపల్లి గ్రామాల్లో ఉమాశంకర్‌గణేష్ గురువారం సాయంత్రం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రతి గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు మంచి చేయడమే లక్ష్యంగా సీఎం జగన్ ప్రభుత్వం పాలన సాగించిందన్నారు. గత ఎన్నికల ముందు సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశామన్నారు. 2014లో ఇచ్చినట్టుగా టీడీపీ ఈ ఎన్నికల్లోనూ మోసపూరిత హామీలను ఇస్తుందని, వాటిని నమ్మి మరోసారి మోసపోవద్దన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో తనకు, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ పెట్ల సత్యవేణి, సీనియర్ నేత యర్రాపాత్రుడు, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ రమణ, నేతలు భద్రాచలం, వైస్ ఎంపీపీలు రుత్తల లక్ష్మి, రాజారావు, యూత్ అధ్యక్షుడు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు నాయుడు, స్థానిక నాయకులు కాళ్ల త్రినాథ్, బంగారు నాయుడు, పోతల వెంకునాయుడు, సర్వేశ్వరరావు, బొడ్డు నాయుడు, మాకవరపాలెం ఎంపీటీసీ సర్వేశ్వరరావు, గొంతిన చెల్లారత్నం, పెట్ల దొరబాబు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దు



శృంగవరం సచివాలయంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎంపీడీవో జాగరపు రాంబాబు

నాతవరం : ఎన్నికల విధులతో పాటు వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూసుకునే బాధ్యత కూడా సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో జాగరపు రాంబాబు సచివాలయ ఉద్యోగులకు సూచించారు. మండలంలో గురువారం శృంగవరం, గన్నవరం, ఎం.బి.పట్నం, మన్యపురట్ల సచివాలయాలను సందర్శించారు, పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించారు, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పింఛన్ల పంపిణీపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. దివ్యాంగులు, మంచంపై నుంచి లేవలేని వృద్ధులకు ఇంటి వద్దే డబ్బులు ఇవ్వాలన్నారు. మిగతా వారికి నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాలు కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో సాయిరామ్‌శంకర్ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న సాయిరామ్ శంకర్

గొలుగొండ : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోదరుడు సాయి రామ్ శంకర్ తెలిపారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి కంఠారం పంచాయతీ శివారు అప్పన్నపాలెం, అడ్డల్లోవ సుద్దలపాలెం, పెసరాడ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గిరిజన గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చడం జరిగిందని తెలిపారు. మళ్లీ 2024 అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, ఈ సంక్షేమం కొనసాగాలంటే మే 13 ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడు, నర్సీపట్నం ఎమ్మెల్యేగా పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే గణేష్ గడిచిన ఐదు సంవత్సరాల్లో నర్సీపట్నం అభివృద్ధికి రూ.1700 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, కంఠారం, పుత్తడి గైరంపేట సర్పంచ్‌లు బిడిజాన రాజేశ్వరి, పత్తి రమణ, పార్టీ నాయకులు మల్లేశ్వర్రావుతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ తల్లి పండగ

రాంబిల్లి: మండలంలోని లోవపాలెంలో గురువారం బంగారమ్మ తల్లి పండగను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. భజనలు, కోలాటాలతో పాటు పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

సందట్లో సడేమియా...

- దర్జాగా ఇసుక అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు



దార్లపూడి సమీపంలో నది నుంచి తీసిన ఇసుక స్టాక్ వేసిన దృశ్యం



పట్టపగలే దర్జాగా ఇసుక తరలిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం : దార్లపూడి శివారులో పోలవరం ప్రాజెక్టు కాలువకు ఆనుకుని వరహానదిలో విచ్చలవిడిగా ఇసుక తరలిస్తున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత అధికారులు పర్యవేక్షణ ఉండదనుకుని ఈ రవాణా మరింత స్పీడ్ పెంచారు. కాలువ నిర్మాణాలకు ఆనుకుని నది నుంచి తెచ్చిన ఇసుక నిల్వ చేసి రాత్రుళ్లు గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ఈ రవాణా ప్రదేశాలు రెవెన్యూ అధికారులకు తెలిసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శలు చేస్తున్నారు. నదిలో ఇసుక తీయడంవల్ల , నదీ ప్రవాహం సమయంలో నదీ గర్భం కోతకు గురవుతోందని స్థానికులు చెబుతున్నారు. నాటు బళ్ల రవాణాదారులు అయితే పట్టపగలే ఇసుక తీసి 9 కిలోమీటర్ల దూరం అడ్డురోడ్డుకు దర్జాగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ రవాణా పై స్థానిక తహసీల్దార్ విజయలక్ష్మిని వివరణ కోరగా అనుమతులు లేకుండా నదిలో ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల అందిన సమాచారంతో స్వయంగా వెళ్లి పరిశీలించామని, బాటలకు అడ్డుకట్టలు వేయించాలని ఆదేశించామన్నారు.

గాయపడ్డ వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు పరామర్శ



గాయపడ్డ సన్నిబాబును కలిసిన దేవరాపల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు

దేవరాపల్లి: స్థానిక సంతతోటలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త గొర్లి సన్నిబాబును గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు పరామర్శించారు. రెండు రోజుల క్రితం దేవరాపల్లిలో ఇంటింటా ప్రచారానికి వచ్చి ప్రమాదశాత్తు తన ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోయాడు. కాలికి తీవ్ర గాయమైంది. అతడికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా నిచ్చారు. పరామర్శించిన వారిలో కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టరు వరదపురెడ్డి సింహాచలంనాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరదపురెడ్డి లలితానాయుడు, సీనియర్ నాయకుడు గండిపడాల అప్పలరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ కేవీ రమణ, వరదపురెడ్డి చంద్రరావు ఉన్నారు.

జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక



జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్

అనకాపల్లి: బోగస్ మేనిఫెస్టోతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ కుయుక్తులు పన్నుతోందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్‌కుమార్ అన్నారు. మండలంలో గొలగాం పంచాయతీ పాతతలారివానిపాలెంలో వైఎస్సార్‌సీపీ గ్రామపార్టీ నాయకుడు జోగారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 10 మంది జనసేన నాయకులు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి మలసాల భరత్‌కుమార్ పార్టీకండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రాష్ట్రాల్లోని రాజకీయపార్టీల ఎన్నికల మేనిఫెస్టోను చంద్రబాబు కాపీకొట్టి కూటమి మేనిఫెస్టో రూపొందించారని చెప్పారు. జనసేన నుంచి వైఎస్సార్‌సీపీలోకి టి.రామ్‌బాబు, జి.హేమంత్, ఎన్.కనకారావు, జె.కనకారావు, ఎం.బాను, పార్వతి, అప్పారావు, చిన్నారావు, రాజులు చేరారు. ఈ కార్యక్రమంలో గొలగాం గ్రామ సర్పంచ్ నరసింహం, ఎంపీపీ గొర్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

217 మందికి హోమ్ ఓటింగ్

- నేటి నుంచి 8వ తేదీ వరకూ ఇంటి వద్దనే పోలింగ్
- ఆర్‌వో గీతాంజలి



గీతాంజలి

నక్కపల్లి : పాయకరావుపేట నియోజకవర్గంలో ఈనెల 3వ తేదీ నుంచి ఐదురోజుల పాటు హోం ఓటింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు రిటర్నింగ్ అధికారి కె.గీతాంజలి తెలిపారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 85 ఏళ్లు దాటిన వృద్ధులు, మంచాన పడ్డవారు, పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని వారికి ఎన్నికల సంఘం ఈ హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించిందన్నారు. ఇలాంటి ఓటర్ల ఇంటి వద్దకే ఎన్నికల సిబ్బంది వెళ్లి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారన్నారు. నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, కోటవురట్ల మండలాల్లో ఇలాంటి వారిని 217 మందిని గుర్తించారన్నారు. వీరందరికీ ఈనెల 3,4,5,7,8 తేదీల్లో వారి ఇంటి వద్దే ఓటుహక్కు వినియోగించే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సెక్టోరియల్ అధికారుల ఆధ్వర్యంలో, భద్రతా సిబ్బంది పర్యవేక్షణలో ఈ హోమ్ ఓటింగ్ చేపడతామన్నారు. దీనిలో బాగంగా రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు కూడా ప్రక్రియలో ఉంటారన్నారు. ఓటింగ్ ప్రక్రియను వీడియో చిత్రీకరించడం జరుగుతుందన్నారు.

జోరందుకున్న ఎన్నికల ప్రచారం



పాములవాకలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు



ఎస్.రాయివరంలో ప్రచారం నిర్వహిస్తున్న శారదాకుమారి తదితరులు

కోటవురట్ల : పల్లెల్లో ఎన్నికల ప్రచారాలు జోరందుకున్నాయి. పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పాములవాకలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంక్షేమం మరింత గొప్పగా అందాలంటే జగనన్నను మరోసారి సీఎంగా చేసుకోవాలని కోరారు. చంద్రబాబు మాటలు నమ్మితే అవ్వాతాతలకు ఇబ్బందులు తప్పవన్నారు. ప్రజలకు నేరుగా సంక్షేమ లబ్ధిని చేరవేస్తూ దేశంలోనే అత్యుత్తమ నాయకుడుగా సీఎం జగన్ నిలిచారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన ఉందన్నారు. అవ్వాతాతలు నిశ్చింతగా జీవించాలంటే జగనన్నను గెలిపించుకోవాలని, ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులును, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు.

'ప్రతి ఇంటికీ మేలు చేసిన ప్రభుత్వం'

ఎస్.రాయవరం : ప్రతి ఇంటికి మేలు చేకూర్చిన ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమేనని మాజీ ఎంపీపీ, మండల మహిళా నాయకులు బొలిశెట్టి శారదాకుమారి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఏ క్రమంలో అందాయి, వాటి ప్రయోజనాలు ఉపయోగించుకున్నారా అని ప్రశ్నించారు. పేదల సంక్షేమంగా ధ్యేయంగా పాలన సాగించిన జగన్ మోహన్‌రెడ్డిని వదులుకుంటే నష్టం మాకేనని మేము ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఫ్యాను గుర్తుకే ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఇంటింటా స్పందన వస్తుండడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు మరింత జోష్‌గా ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీటీసీ బైపా శ్రీనివాసరావు ,స్థానిక నాయకుల కుర్రా కాశి, లక్కోజు ఆదిమూర్తి,యల్లపు నాగు,కర్రి పెద్దబ్బాయి ప్రచారంలో పాల్గొన్నారు.

చంద్రబాబు కుట్రతో పింఛనుదారులకు పాట్లు

- దుమ్మెత్తి పోస్తున్న లబ్ధిదారులు



పెనుగొల్లు బ్యాంకు , బీసీ పాయింట్ల వద్ద బారులు తీరిన పింఛనుదారులు

ఎస్.రాయవరం : మండలంలో పింఛను నగదు తీసుకునేందుకు అవ్వాతాతలు , వితంతువులు నానా అవస్థలు పడుతున్నారు. మొదటి తారీఖున నేరుగా ఇంటికి వచ్చే పింఛను రెండు నెలలుగా నానా ఇబ్బందులు పెడుతున్నారని విమర్శలు చేస్తున్నారు. ఈ నెల పింఛను బ్యాంకు ఖాతాలో వేశారని తెలుసుకుని మండుటెండలో బ్యాంకుకు వెళితే వారు గంటల తరబడి కూర్చోబెట్టి అకౌంట్లు యాక్టివ్ చేసి అందులో కొంత నగదు ఉండాలని చెప్పి తదుపరి నగదు ఇచ్చారు. జగన్‌బాబు అయిదేళ్లు పాటు మా ఇంటివద్ద కాలు కదపకుండా పింఛను ఇచ్చాడని , చంద్రబాబు మా ముసలివాళ్లని ఇబ్బందులు పెట్టడం దేనికని, మాకు పింఛను ఇవ్వడంపై రాజకీయం ఎందుకని దుమ్మెత్తి పోశారు. అవస్థలు పడుతూ పెనుగొల్లు, గుడివాడ, ఎస్.రాయవరం, అడ్డురోడ్డు తదితర బ్యాంకులు, బీసీ పాయింట్లు వద్ద పింఛనుదారులు బారులు తీరారు.

పథకాలు ఇంటికే అందాలంటే జగన్‌కే ఓటేయాలి



చమ్మచింతలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ సతీమణి పెట్ల కళావతి

నాతవరం : రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇంటికే అందాలంటే సీఎం వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సతీమణి పెట్ల కళావతి అన్నారు. మండలంలో గురువారం రాత్రి చమ్మచింత పాట్టినాగన్నదొరపాలెం గ్రామాల్లో ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. కళావతికి అధిక సంఖ్యలో మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. గ్రామ పుర వీధుల్లో పర్యటించి ఎమ్మెల్యేగా ఉమా శంకర్ గణేష్ అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా బూడి ముత్యాలనాయుడుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. సచివాలయాలు ఏర్పాటు చేసి పాలనను ప్రజల వద్దకు తీసుకురావడం ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేశారని అన్నారు. వలంటీర్లను నియమించి లబ్ధిదారులకు నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ లబ్ధి అందజేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికే మళ్లీ పట్టం కట్టాలన్నారు. చంద్రబాబు అయితే 2014లో అమలు కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చి అన్ని వర్గాలను నట్టేట ముంచారని గుర్తు చేశారు. మళ్లీ మాయమాటలు చెప్పేందుకు గ్రామాలకు వస్తున్నారని, మీరు నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగ గోపి మండల పార్టీ అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మైనం వెంకట భాస్కర్, చమ్మచింత సర్పంచ్ వెలకాడ కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, మండల పార్టీ యూత్ కార్యదర్శి సందీప్, పామాయిల్ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పైల పోతురాజు, శిరుసుపల్లి నర్సింగరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

10,019 మందికి పింఛన్ల పంపిణీ



వేల్పులవీధి కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం వద్ద పింఛన్ అందజేస్తున్న సచివాలయం ఉద్యోగులు

అనకాపల్లి: జోన్ పరిధిలో 10,019 మందికి మేనెలకు సంబంధించిన సామాజిక పింఛన్లు అందజేసినట్టు జోన్ ఏపీడీ వి.కె.దొర గురువారం చెప్పారు.

వీరిలో 2,419 మందికి ఇళ్ల వద్ద అందజేయగా, 7,600 మంది బ్యాంక్ అకౌంట్లకు నగదు జమ చేసినట్టు చెప్పారు. బ్యాంక్ అకౌంట్లు సరిగాలేని 95 మందికి శుక్రవారం ఫించన్ అందజేయనున్నట్టు ఆయన తెలిపారు.